REGD. NO. M. 3152

20-11-53 శుక్రవారం

ESTD: 1930
# జమీన్ రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 47 |
| --- | --- | --- |

## ఒకేకాన్పు - 3 గ్గురు పిల్లలు

నెల్లూరు తాలూకా, ముత్తుకూరు సమీపం, గాడెలవాగులో పల్లెరెడ్లు నెటంబాకం మొలకమ్మ 8-11-53 తేది ఒకేకాన్పుకు ముగ్గురుపిల్లలను ప్రసవించింది. ఒకబిడ్డ ఆరోజే చనిపోయింది. తక్కిన యిద్దరుబిడ్డలు సుఖంగానేయున్నారు.

"కలవారికొనగదు వలయు కుమారుల, నతిరిక్తులకు పెక్కు సుతుల నొసగు" నన్నట్లు యీకుటుంబీకులు మిక్కిలి పేదవారుపాపం! ఓయి పాపిష్టిభగవంతుడా! తినే దిక్కులేక అల్లాడిపోతున్న కుటుంబాల్లోనుండి నాలుక్కొంద్రలనేల యీలాటి వారికి ప్రసాదించరాదా!

—యం. లింగస్వామి

# ఆంధ్రఆఫీసులు తెలుగుపట్టణాల్లోనెలకొల్పాలె!

## హైదరాబాదు ప్రజలకు అందుబాటుకాదు

23 తేదీ సమీపించింది. రాజధానిపై వివాదం తీవ్రంగా సాగుతున్నది. బయటే గాకుండా, మంత్రివర్గ సభ్యులమధ్యగూడా యిది జరిగింది. మనమంత్రులు అనవసరంగా మాట్లాడడం, అభిప్రాయాలు వెలిబుచ్చడం తగ్గించుకోడం మంచిది. మాట్లాడితే రాజగోపాలాచారిగారిలాగా ప్రతిభాపూర్వకంగా, హుందాగా, పుదాత్తంగా, చాకచక్యంగా మాట్లాడవలెను, లేకుంటే ప్రకాశంపంతులుగారిలాగా మౌనందాల్చడమైనా చేస్తే అనవసరమైన అభిప్రాయభేదాలకు, వాదవివాదాలకు ఆస్కారం లేకుండావుంటుంది.

★

సందడి, చప్పుడు లేకుండా పరిష్కారమై పోవలసిన రాజధానిసమస్య యింత ఆందోళనకు ఆకరంగావడం దురదృష్టకరం. నే మిదివరకే పలుసార్లు వెలిబుచ్చినట్లు యిది రాజకీయపార్టీల పట్టింపుల సమస్యగా తయారైంది గాని, రాజధానిసమస్యగా రూపొందలేదు. ఏదిఏమైనా ఒకసారి తాత్కాలిక రాజధానిగా కర్నూలు నిర్ణయమైపోయి, తాత్కాలిక సౌకర్యాలకు 50 లక్షల రూపాయలకుపైగా ఖర్చు చేయబడింది. అలాంటప్పుడు రాజధానిని వెంటనే మరోచోటికి తరలించమనడం ఏ దృష్ట్యాచూచినా వివేకవంతంగాదు. అందువల్ల శాశ్వతరాజధానిని నిర్ణయించుకొని, ఆ ప్రదేశంలో తగిన శాశ్వత సౌకర్యాలు కలుగజేసుకొని, ఆతర్వాత కర్నూలునుండి మార్చడం వుచితంగా వుంటుంది. ఒరిస్సాప్రభుత్వం భువనేశ్వరంలో రాజధాని నిర్మించుకున్న తర్వాతనే కటక్‌నుండి మారింది. చండీఘర్‌లో తగినసౌకర్యాలు కల్పించుకున్న పిదపనే తూర్పు పంజాబ్ ప్రభుత్వం సిమ్లానుండి రాజధానిని

### ఆంధ్ర భావతరంగాలు
★
[మా రాజకీయపరిశీలకుడు]

మార్చుకున్నది. అందువల్ల ఆంధ్రప్రభుత్వం గూడా స్థలనిర్ణయంజరిపి, కట్టడాలు కట్టుకొని ఆతర్వాత కర్నూలునుండి మార్చుటకు ప్రయత్నించాలేగాని, ఆర్థికంగా అసలే లోటుగావున్న యీ సమయంలో తొందరపడడం యుక్తంగాదు.

రాజధాని నిర్ణయంలో మన శాసనసభ్యులు ముందు ఒకటి స్పష్టంగా తేల్చవలసివుంటుంది. విశాలాంధ్రకు హైదరాబాద్ రాజధానని, విశాలాంధ్ర రెండుమూడు సంవత్సరాలలో రాగలదని కొన్నివర్గాలు ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నవి. అలాంటప్పుడు యిప్పుడుగా కర్నూలునుండి మరోచోటుకు రాజధానిని మార్చవలసిలేదని, ఒకేసారి కర్నూలునుండి హైదరాబాదుకు తరలించవచ్చునని ఆవర్గాలు ప్రకటిస్తున్నవి. కాని కమ్యూనిస్టులు, లోక్‌పార్టీవారు, కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు పార్టీలలోని కొందరు గుంటూరు విజయవాడ రాజధాని కావాలని కోరుతున్నారు. గుంటూరుకోరే యీ వర్గాలు, విశాలాంధ్రకుగూడా గుంటూరు విజయవాడ రాజధాని కావాలని కోరుతున్నారా?

● కొరవ 4 పేజీలో

### చందాలెగగొట్టిన పెద్దలు

శ్రీ శివా వరదారెడ్డిగారు
పేటూరు - నెల్లూరుతాలూకా

తాము రూ 14-0-0 లు చందా బాకీ యున్నారు. ఎన్నోసార్లు కార్డువ్రాశాము. నాలుగుసార్లు వి. పి. లు పంపాము. తమకు అనుగ్రహం కలుగలేదు. చందా యీనాటికీ పంపలేదు. ఈ నాగరిక దినాల్లలోగూడా పత్రికల నీవిధంగా నష్టపరచడం భావ్యంగాదు. ఇప్పటికైనా చందాపంపి సహాయపడ కోరుతున్నాము.

—మేనేజరు జ॥రై॥

# నెల్లూరులో చేనేత ఆకలియాత్ర : సత్యాగ్రహం

జిల్లా చేనేతకాంగ్రెస్ ఆధ్వర్యాన 500 మంది చేనేత పారిశ్రామికులు వెంకటగిరిలో మకాంచేసియున్న జిల్లాకలెక్టరువద్దకు ఆకలియాత్ర సాగించారు. వారితరఫున జిల్లాచేనేత కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు తుమ్మలచెర్ల రంగయ్య, తిరువీధుల రామకృష్ణయ్య కలెక్టరువద్దకు రాయబారం వెళ్ళి చేనేతవారి దుస్థితి, తక్షణ నివారణోపాయములగూర్చిన సూచనలతోటి ఒక మెమొరాండం సమర్పించారు. కలెక్టరు శ్రీ బసవరాజుగారు సావధానంగావిని చేనేతకాంగ్రెసు కోర్కెలను తన సిఫార్సులతోటి ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీయిచ్చారు. జిల్లాలో ముఖ్యచేనేత కేంద్రాలన్నింటిలోను గంజికేంద్రాలను తెరచుటకు ప్రభుత్వం నిశ్చయించిందని రాయబారవర్గానికి తెలియజేశారు.

చేనేత కాంగ్రెసువారు సమర్పించిన మెమోరాండంలో చీరలు, ధోవతులు చేనేతకే కేటాయించాలని, ఈలోగా మనరాష్ట్రంలోనికి మిల్లుగుడ్డల దిగుమతులను నిషేధించాలని లేని యెడల ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలోనికి దిగుమతియౌతున్న మిల్లుగుడ్డపై గజానికి అతిసన్నంగుడ్డపై 6 అణాలు, సన్నపుగుడ్డపై 4 అణాలు, ముతకగుడ్డపై 2 అణాలు ఏకో ఒకపన్ను విధించి తద్వారా లభించిన ద్రవ్యంతో చేనేతవస్త్రాల అమ్మకంలో తోడ్పడాలని, ప్రాథమిక చేనేత సంఘాలలో నిల్వయున్న వస్త్రాలను విడుదలకావించుటకు ఆంధ్రచేనేత సహకార సంఘానికి ఒకకోటిరూపాయలు ప్రభుత్వహామీతో రిజర్వుబ్యాంకునుండి అప్పు యిప్పించాలని, నిరుద్యోగులైన చేనేతవారికి పనికల్పించుటకు జిల్లాలో తాలూకాకొకటి చొప్పున సమష్టి చేనేత కేంద్రాలేర్పాటు చేయాలని, రాష్ట్రంలోను, విదేశాలలోను చేనేతవస్త్రాల అమ్మకానికి, హాండ్‌లూమ్ మార్కెటింగ్ కార్పొరేషన్, హాండ్‌లూమ్ ఎగుమతుల కార్పొరేషన్ స్థాపించాలని కోరారు.

• • •

### కలెక్టరు ఆఫీసుముందు సత్యాగ్రహం

18 వతేది మధ్యాహ్నం చేనేత కాంగ్రెసు ప్రథమ సత్యాగ్రహదళం ముందురాగా 100 మందిగల చేనేత పారిశ్రామికుల ఊరేగింపు స్టోన్‌హౌస్‌పేట లక్ష్మీనగర్‌నుండి బయలు

● కొరవ 4 వ పేజీలో

## అధికాహారోత్పత్తికి సాధనం శ్రేష్ఠమైన ఎరువులే!

INDO-AGRI LIMITED
STAR
FERTI-LISERS
BRAND
MANAGING AGENTS
SHAW WALLACE & CO. LTD. MADRAS

అన్ని పైర్లకు అత్యంత వుపయోగకరమైనవి. ఒక్కసారి వాడి చూచిన ప్రతిరైతు వాటిశ్రేష్ఠతను - ప్రత్యేకతను గుర్తించగలడు.
క్రొత్తగోతాలు - సీల్డుబస్తాలు - 80 పౌన్లు వుంటుంది.
శాస్త్రజ్ఞులచే అవడి ఫ్యాక్టరీలో తయారుకాబడు మేటి యెరువులు.

మా ★ ర్కు
షావాలెస్
ప్యాడిమిక్చర్

— నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటరు —

చుండూరు సుబ్బయ్యశెట్టి - - - హెడ్డాఫీసు:- నవాబుపేట - నెల్లూరు

బ్రాంచీలు:- కొడవలూరు (శ్రీ దూడల రంగయ్యగారి మిషనులో) :: స్టోన్‌హౌస్‌పేట:- శ్రీ బొండా వెంకటసుబ్రహ్మణ్యము - వప్పులపేట.

